సాక్షి ఖమ్మం

గురువారం । 15 । మే । 2025



గురుకులం.. పురోగమనం

బీసీ గురుకుల జూనియర్ కళాశాలల్లో కల్పిస్తున్న వసతులకు తోడు మెరుగైన బోధనతో ఏటేటా ఫలితాలు పెరుగుతున్నాయి. 8లో



బోధన మరింత కొత్తగా!

ప్రభుత్వ పాఠశాలల్లో బోధన మరింత మెరుగుపడేందుకు గాను ఉపాధ్యాయులకు విడతల వారీగా శిక్షణ ఇస్తున్నారు. 8లో

గరిష్ఠం / కనిష్ఠం
37° / 27°

వాతావరణం

జిల్లాలో గురువారం ఉదయం ఎండ తక్కువే ఉంటుంది. ఆతర్వాత గంటగంటకు పెరుగుతూ గరిష్ఠస్థాయికి చేరుతుంది.

న్యూస్‌రీల్

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు 38 కేంద్రాలు

నేలకొండపల్లి: ఇంటర్‌మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 22నుంచి జరగనుండగా, జిల్లాలో ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు తెలిపారు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీని బుధవారం తనిఖీ చేసిన ఆయన ప్రవేశాల పెంపునకు చేయాల్సిన ప్రచారంపై అధ్యాపకులకు సూచనలు చేశారు. అనంతరం డీఐఈఓ మాట్లాడుతూ సప్లిమెంటరీ పరీక్షలకు 38కేంద్రాలు ఏర్పాటు చేస్తుండగా, 11,780 మంది మొదటి, 3,681 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే ప్రభుత్వ కాలేజీల విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది ప్రభుత్వ కాలేజీల్లో 77.09 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, వచ్చే ఏడాది నూరు శాతం సాధించేలా కృషి చేస్తామని డీఐఈఓ వెల్లడించారు.

నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలంటౌన్: భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతకు ఐటీసీ ప్రథమ్ ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటీడీఏ పీఓ బి.రాహుల్ తెలిపారు. కోర్సుల వారీగా పది రోజుల నుంచి 45 రోజులపాటు శిక్షణ ఉంటుందని, బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, టైలరింగ్ శిక్షణ కోసం పదో తరగతి, ఆపై విద్యార్హత కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. పుట్టగొడుగుల పెంపకం శిక్షణకు ఏడో తరగతి, ఆపైన, జ్యూట్ బ్యాగ్‌ల తయారీకి పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని వెల్లడించారు. భద్రాచలం, ఖమ్మం వైటీసీల్లో శిక్షణ ఇవ్వడమే కాక ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పిస్తామని పీఓ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు విద్యార్హత పత్రాలు, కుల ధ్రువీకరణ జిరాక్స్, ఆధార్, రేషన్ కార్డు/ఉపాధి హామీ బుక్, బ్యాంకు పాస్ బుక్, రెండు ఫొటోలతో ఈనెల 21న ఐటీడీఏలోని వైటీసీలో జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 63026 08905, 81438 40906 నంబర్లలో సంప్రదించాలని పీఓ తెలిపారు.

ఇరుశాఖల సమన్వయంతో అభివృద్ధి పనులు



సమావేశంలో పాల్గొన్న రెండు శాఖల అధికారులు

ఖమ్మంవ్యవసాయం: రహదారుల విస్తరణ సమయాన విద్యుత్ స్తంభాలు తొలగించడం, కొత్త స్తంభాలు వేయాల్సి వస్తే రోడ్డు తవ్వడం వంటి పనులతో అభివృద్ధి పనులకు ఫలితం ఉండడం లేదు. ఈ నేపథ్యాన విద్యుత్, రహదారులు, భవనాల శాఖ అధికారులు సంయుక్తంగా కార్యాచరణకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా బుధవారం ఖమ్మం ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో ఇరు శాఖల అధికారులు సమావేశమయ్యారు. ముదిగొండ నుంచి వల్లభి వరకు రోడ్డు వెడల్పు చేస్తున్న క్రమాన పాత స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు, దానవాయిగూడెం – కామంచికల్ రోడ్డు, బల్లేపల్లి – మంచుకొండ రహదారి, వైరా – మధిర రోడ్లలో చేపట్టాల్సిన పనులు, ఖమ్మం రూరల్ మండలంలోని తరుణి హాట్ వద్ద సబ్‌స్టేషన్ ఏర్పాటుపై చర్చించారు. విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి, డీఈలు ఎస్.రామారావు, డీఈ నాగేశ్వరరావు, ఆర్ అండ్ బీ ఈఈ యుగంధర్, డీఈలు భగవాన్, వెంకట్రామయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ శిక్షణను పరిశీలించిన ఆర్‌జేడీ



మాట్లాడుతున్న ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి

ఖమ్మం సహకారనగర్: ఖమ్మంలో కొనసాగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని పాఠశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్(ఆర్‌జేడీ) సత్యనారాయణరెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల హాజరు, శిక్షణపై ఆరా తీశారు. అనంతరం ఆర్‌జేడీ మాట్లాడుతూ మార్పులకు అనుగుణంగా శిక్షణలో నేర్చుకున్న అంశాల ద్వారా బోధించాల్సి ఉంటుందని తెలిపారు. డీఈఓ ఎస్.సత్యనారాయణ, ఏఎంఓ రవికుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సీహెచ్.రామకృష్ణ, కోర్సు కోఆర్డినేటర్ శైలజలక్ష్మి పాల్గొన్నారు. కాగా, ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టుల్లో ఎఫ్ఏసీ హెచ్ఎంలుగా నియమించిన స్కూల్ అసిస్టెంట్లకు ర్యాటిఫికేషన్ ఆర్డర్లు ఇవ్వాలని ఆర్‌జేడీకి పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు కట్టా శేఖర్‌రావు, పి.వెంకటేశ్వరరెడ్డి, తాళ్లూరి చంద్రశేఖర్, రత్నకుమార్, డి.రవికుమార్, లింగం సతీష్, టి.వెంకన్న, శాంతారెడ్డి, మహేష్, రవికిరణ్, సుబ్బారావు పాల్గొన్నారు.

రెండో మండలం

రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రకటించినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాలను ఎంపిక చేయగా.. అందులో జిల్లాలోని నేలకొండపల్లి మండలానికి స్థానం దక్కింది. ఆతర్వాత బోనకల్ మండలాన్ని సైతం ఎంపిక చేసి రెవెన్యూ గ్రామాల వారీగా పెండింగ్ ఉన్న భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. రెవెన్యూ శాఖకు చెందిన రెండు బృందాలు ఈ సదస్సుల్లో పాల్గొంటుండగా, మరో రెండు బృందాలు దరఖాస్తులను అప్‌లోడ్ చేయడంతోపాటు భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నాయి.



అటు సదస్సులు.. ఇటు దరఖాస్తులు

పైలట్‌గా బోనకల్ మండలంలోనూ 'భూభారతి'

- ఈనెల 16వ తేదీ వరకు కొనసాగనున్న సదస్సులు
- ఇప్పటివరకు 1,255 దరఖాస్తులు.. చకచకా విచారణ
- మొదటి మండలం నేలకొండపల్లిలో కొనసాగుతున్న పరిశీలన, పరిష్కారం

సాక్షిప్రతినిధి, ఖమ్మం: భూభారతి చట్టానికి సంబంధించి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా తొలి దఫాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేసి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఇక రెండో దశలో బోనకల్ మండలాన్ని ప్రకటించిన నేపథ్యాన రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తున్నారు. మరోపక్క తహసీల్దార్ కార్యాలయంలోనూ దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. బోనకల్ మండలంలో ఈనెల 5న మొదలైన సదస్సులు 16వ తేదీ వరకు కొనసాగతున్నాయి. ఇప్పటివరకు రైతులు తమ సమస్యలపై 1,255 దరఖాస్తులు అందించగా, రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితుల ఆధారంగా అధికారులు పరిశీలిస్తున్నారు. కాగా, మొదట పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన నేలకొండపల్లి మండలంలో కూడా దరఖాస్తుల పరిశీలన చేపడుతుండగా, ఇప్పటివరకు 146 దరఖాస్తులు పరిష్కరించారు.



బోనకల్ మండలం మోటమర్రి సదస్సులో దరఖాస్తులు రాస్తున్న రైతులు (ఫైల్)

అత్యధికంగా మోటమర్రిలో...

బోనకల్ మండలంలో రెవెన్యూ సదస్సుల ద్వారా ఇప్పటి వరకు1,255 దరఖాస్తులు అందాయి. అత్యధికంగా మోటమర్రి నుంచి 167 దరఖాస్తులు రాగా, పెద్దబీరవల్లిలో 156 వచ్చాయి. అలాగే, కలకోటలో 118, నారాయణపురంలో 99, తూటికుంటలో 91, లక్ష్మీపురంలో 89, చిరునోములలో 85, చొప్పకట్లపాలెంలో 79, గోవిందాపురం(ఎల్)లో 69, గార్లపాడులో 67, రాయన్నపేటలో 61, బోనకల్‌లో 58 దరఖాస్తులు అందాయి. అంతేకాక రామాపురంలో 45, జానకీపురంలో 42 దరఖాస్తులు అందగా.. సీతానగరంలో కేవలం 29దరఖాస్తులే సమర్పించారు. కాగా, సాగులో ఉన్న భూమి కన్నా పాస్ పుస్తకంలో తక్కువగా నమోదైందని, నిషేధిత జాబితాలో భూమి ఉందని, పట్టాదారు పేరు, విస్తీర్ణం, సర్వేనంబర్ సవరణ తదితర సమస్యలపై ఎక్కువ దరఖాస్తులు అందాయని తెలుస్తోంది. కాగా, సిబ్బంది తక్కువగా ఉండటంతో సకాలంలో దరఖాస్తులను పరిశీలించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ఈమేరకు డిప్యూటీ తహసీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్, ఆర్ఐలు, మండల సర్వేయర్లను అదనంగా కేటాయించాలని కోరుతూ ఇప్పటికే కలెక్టర్‌కు తహసీల్దార్ లేఖ రాశారు. అదనపు సిబ్బందిని కేటాయిస్తే దరఖాస్తుల నమోదుతోపాటు క్షేత్రస్థాయి పరిశీలన త్వరగా పూర్తయ్యే అవకాశముంది.

నేలకొండపల్లి మండలంలో..

తొలిదఫా పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న నేలకొండపల్లి మండలంలో 3,224 మంది రైతులు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 1,726 దరఖాస్తులు సాదాబైనామా కోసమే వచ్చాయి. అయితే, వివిధ కారణాలతో వీటి పరిశీలన ప్రారంభం కాలేదు. మిగతా సమస్యలపై అందిన 1,498 దరఖాస్తుల పరిశీలన మాత్రం కొనసాగుతోంది. సాగులో ఉన్న భూమి కన్నా పాస్ పుస్తకంలో తక్కువగా నమోదైందని, విస్తీర్ణం, సర్వేనంబర్ సవరించాలని, కొత్త పాస్ పుస్తకం ఇవ్వాలని కోరడమే కాక అసైన్డ్ భూమి సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్లు చెబుతున్నారు. ఇందులో 581 దరఖాస్తులను ఇప్పటివరకు పరిశీలించిన బృందాలు 435 దరఖాస్తుల ను తిరస్కరించి, 146 దరఖాస్తులను పరిష్కరించా యి. జిల్లాలో పైలట్ ప్రాజెక్టులుగా ఎంపికైన నేలకొండపల్లి, బోనకల్ మండలాల్లో భూసమస్యలు పరిష్కారమైతే మిగతా ప్రాంతాల్లోనూ అమలుకు శ్రీకారం చుట్టనున్నారు. మరోపక్క సాదా బైనామా దరఖాస్తులపై ప్రభుత్వ నిర్ణయం వెలువడాల్సి ఉంది.

మోడల్ నియోజకవర్గంగా మధిర



ఎర్రుపాలెంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి, పక్కన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తదితరులు

- అన్ని రంగాల్లో అభివృద్ధికి సిద్ధంగా ప్రణాళికలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం/బోనకల్: ధనిక రాష్ట్రమైన తెలంగాణలో పాలన చేపట్టిన బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో పేదల సంక్షేమం, అభివృద్ధిని విస్మరించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఈక్రమాన అప్పుల భారం ఉన్నా, ఆదాయం సరిపడా లేకున్నా తాము అధికారంలోకి రాగానే అభివృద్ధి పనులతో పాటే సంక్షేమ పథకాలను నిరంతరాయంగా చేడుతున్నామని తెలిపారు. ఎర్రుపాలెంలో రూ.22 కోట్ల వ్యయంతో నిర్మించే 50 పడకల ఆస్పత్రికి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే, రూ.2.62 కోట్లతో నిర్మించే కంద్రిక – పెద్దగోపవరం బీటీ రోడ్డుకు, రూ.5.74 కోట్లతో బనిగండ్లపాడు – బంజర బీటీ రోడ్డు నిర్మాణాలు, బోనకల్ మండలంలో రూ. 20 కోట్లతో చేపట్టే కలకోట – మోటమర్రి రోడ్డు విస్తరణ, రూ.8కోట్లతో రావినూతల – ఆళ్లపాడు వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాక కలకోటలో హరిజన మత్స్య సొసైటీ భవనం, అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు.



కలకోటలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న భట్టి విక్రమార్క

ఆదాయం పెరగకున్నా...

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలోనే మధిరను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. ఇప్పటికే ఇందిరా డెయిరీ ఏర్పాటు పురోగతిలో ఉండగా, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం మొదలైందని చెప్పారు. అలాగే, అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం చేపడుతామని తెలిపారు. కాగా, గత ప్రభుత్వంలో కంటే నేడు ఆదాయం పెరగలేదని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ వ్యవసాయంతో పాటు విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పథకాలు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు ప్రతీ గ్రామంలో వెచ్చించిన నిధులు, చేసిన అభివృద్ధి వివరాలను లెక్కలతో సహా వెల్లడిస్తామని పేర్కొన్నారు. కాగా, యువత ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు జూన్ 2న మంజూరు పత్రాలను పంపిణీ చేస్తామని భట్టి తెలిపారు. అనంతరం పలువురికి కల్యాణలక్ష్మి చెక్కులు అందచేయగా, లక్ష్మీపురంలోని కాంగ్రెస్ నాయకుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి ఏర్పాటు చేసిన గొర్రెల ఫామ్‌ను పరిశీలించి కాంగ్రెస్ శ్రేణులతో సమీక్షించారు. ఈకార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, డీఎంహెచ్ఓ కళావతిబాయి, డీసీహెచ్ఓ రాజశేఖర్, ఆర్డీఓ నర్సింహారావు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాసాచారి, పీఆర్ ఈఈ వెంకటరెడ్డి, మధిర మార్కెట్ చైర్మన్ బండారు నర్సింహారావు, ఏడీఈ విజయచంద్ర, తహసీల్దార్ పున్నంచందర్, కాంగ్రెస్ జిల్లా, మండలాల అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, గాలి దుర్గారావు పాల్గొన్నారు. అలాగే, నాయకులు దొబ్బల సౌజన్య, చావా రామకృష్ణ, శీలం శ్రీనివాసరెడ్డి, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, యరమల పూర్ణచంద్రారెడ్డి, అనుమోలు కృష్ణారావు, వేజండ్ల సాయి, కర్నాటి రామకోటేశ్వరరావు, మోదుగు సుధీర్ బాబు, పైడిపల్లి కిషోర్‌కుమార్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, వట్టికొండ రామకృష్ణ తదితరులు హాజరయ్యారు.

రిక్తహస్తమే..!



- రైల్వే బడ్జెట్ కేటాయింపుల్లో మొండిచేయి
- అంచనాలు రూ.కోట్లలో.. కేటాయింపులు రూ.లక్షల్లో
- పింక్ బుక్‌లో జాడే లేని లైన్లు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రైల్వేబడ్జెట్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మొండిచేయే ఎదురైంది. గత మార్చిలో బడ్జెట్ ప్రకటించగా కేటాయింపులపై పింక్‌బుక్ వివరాలు ఇటీవల వెల్లడయ్యాయి. ప్రతీ ప్రాజెక్టుకు అంచనా వ్యయం రూ.కోట్లలో ఉంటే కేటాయింపులు మాత్రం రూ.లక్షలకే పరిమితమయ్యాయి.

నామ్‌కే వాస్తే నిధులు..

భద్రాచలంరోడ్-కొవ్వూరు రైల్వే లైన్‌ను 151 కి.మీ. నిడివితో నిర్మించాల్సి ఉండగా ప్రస్తుత బడ్జెట్‌లో ఆమోదం లభించినా నిధులు అంతంతే కేటాయించారు. ట్రాక్ నిర్మాణానికి రూ.1,444 కోట్లు అవసరమైతే కేవలం రూ.95 లక్షలే కేటాయించడం గమనార్హం. ఈ లైన్‌తో పాటు కొత్తగా భద్రాచలం(పాండురంగాపురం)–మల్కన్‌గిరి, కిరండోల్– కొత్తగూడెం, మణుగూరు–రామగుండం రైల్వే లైన్ల నిర్మాణానికి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన రైల్వే శాఖ.. ఫైనల్ లోకేషన్ సర్వే (ఎఫ్ఎల్ఎస్)కు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ మార్గాలకు కూడా ప్రస్తుత బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం కానరాలేదు.

మణుగూరుకు మొండిచేయి..

మణుగూరు–రామగుండం రైల్వే లైన్ నిడివి 200 కి.మీ. కాగా నిర్మాణ వ్యయం రూ.2,911 కోట్లుగా అంచనా వేశారు. ఈ లైన్‌కు ప్రస్తుత బడ్జెట్‌లో కంటి తుడుపు చర్యగా రూ.73లక్షలు కేటాయించారు. రామగుండం సమీపంలోని రాఘవాపురం వద్ద మొదలై మంథని–భూపాలపల్లి–మేడారం–తాడ్వాయి– రామానుజపురం మీదుగా మణుగూరు వరకు ఈ లైన్ నిర్మించాల్సి ఉంది. ఇప్పటికే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూసేకరణ చివరి దశకు చేరగా, బడ్జెట్‌లో రిక్తహస్తమే ఎదురైంది.

ఆ లైన్ల ఊసేలేదు..

గిరిజన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి ఛత్తీస్‌గఢ్, ఏపీ మీదుగా భద్రాచలం (పాండురంగాపురం) రైల్వేలైన్ నిర్మాణానికి ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఈ మార్గానికి సంబంధించి భద్రాచలంరోడ్డు – మణుగూరు సెక్షన్‌లో పాండురంగాపురం నుంచి భద్రాచలం వరకు 15 కి.మీ. మార్గం దక్షిణ మధ్య రైల్వే పరిధిలోకి వస్తుంది. అయితే ప్రస్తుతం సౌత్ సెంట్రల్ రైల్వేకు చూపించిన కేటాయింపుల్లో ఈ మార్గం ఊసే లేదు. ఈస్టన్ రైల్వే పరిధిలోని మల్కన్‌గిరి సెక్షన్‌లో జరిగే పనులకే రైల్వేశాఖ నుంచి నిధులు మంజూరయ్యాయి. అలాగే కొత్తగూడెం నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని కిరోండల్‌కు సంబంధించి కూడా ప్రస్తుత బడ్జెట్‌లో ప్రస్తావనే లేకపోవడం గమనార్హం.

పోచారం, గాంధీపురం స్టేషన్లకు నిధులు

భద్రాచలం రోడ్ మీదుగా సర్వే నిర్వహించిన రైల్వే లైన్లలో ఒకటైన కొండపల్లి – కొత్తగూడెం(125 కి.మీ) రైల్వేలైన్ నిర్మాణ అంచనా వ్యయం రూ.997 కోట్లు కాగా ప్రస్తుత బడ్జెట్‌లో రూ.10 లక్షలే కేటాయించారు. డోర్నకల్ నుంచి భద్రాచలంరోడ్ వరకు ఉన్న సింగిల్ లైన్‌ను డబ్లింగ్ చేసేందుకు రూ.770 కోట్లు అవసరం. కానీ బడ్జెట్‌లో కేటాయింపులేమీ చూపలేదు. అయితే సింగరేణి (కారేపల్లి) మండల పరిధిలో పోచారం, గాంధీపురం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి దాదాపు రూ.50 కోట్ల నిధులు కేటాయించారు.

దరఖాస్తుల పరిశీలనలో వేగం

కల్లూరురూరల్: సంక్షేమ పథకాలకు సంబంధించి అందిన దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నాగపద్మజ సూచించారు. కల్లూరుకు బుధవారం వచ్చిన ఆమె వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. మండలానికి మంజూరైన ఇందిరమ్మ గృహ నిర్మాణాల ప్రగతి, గ్రామ పంచాయతీల్లో తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. ఎక్కడా తాగునీటి సమస్య ఎదురుకాకుండా పర్యవేక్షించాలని సూచించారు. కాగా, రాజీవ్ యువవికాసానికి 4,500 దరఖాస్తులు రాగా, 955మందిని అర్హులుగా గుర్తించినట్లు ఎంపీడీఓ దాసరి చంద్రశేఖర్ తెలిపారు. ఎంపీఓ రంజిత్‌కుమార్, సూపరింటెండెంట్ శర్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

సన్నాలకే జై...



విత్తనాభివృద్ధి సంస్థ గోదాంలోని సన్న వరి విత్తనాల సంచులు

- బోనస్ నేపథ్యాన రైతుల మొగ్గు
- విదేశీ ఎగుమతులకూ ఇవే సరి
- డిమాండ్ ఆధారంగా విత్తనాలు అందుబాటులోకి...

ఖమ్మంవ్యవసాయం: ఉమ్మడి జిల్లాలో ప్రధా న పంట వరి కాగా.. రైతులు కొన్నేళ్ల క్రితం వరకు ఎక్కువగా దొడ్డు రకాలనే సాగు చేసే వారు. కొందరు మాత్రమే సన్న రకాలకు మొగ్గు చూపేవారు. సన్న రకాల కన్నా దొడ్డు రకాలు కొంతమేర అధిక దిగుబడి ఇవ్వడం, ధరలో పెద్ద తేడా లేకపోవడం, త్వరగా చేతికి రావడం ఇందుకు కారణమయ్యేది. కానీ కాలక్రమంలో సన్న రకాలకు డిమాండ్ పెరగడం, ధర ఎక్కువగా ఉండడంతో రైతులు ఇటువైపు దృష్టి సారిస్తున్నారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నిర్ణయించిన మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తుండడం.. నీటి వసతి పెరగడంతో గత ఏడాది ఖరీఫ్, యాసంగిలో రైతులు ఎక్కువగా సన్న రకాలే సాగు చేశారు. అంతేకాక వచ్చే ఖరీఫ్‌లోనూ అటే మొగ్గు చూపుతుండడంతో విత్తనాభివృద్ధి సంస్థ, ప్రైవేట్ వ్యాపారులు ఆయా రకాల విత్తనాలు సిద్ధం చేస్తున్నారు.

విదేశీ ఎగుమతులకు ప్రాధాన్యత

తెలంగాణలోని పలు జిల్లాల్లో సాగయ్యే వరికి విదేశాల్లో డిమాండ్ ఉంది. ఇప్పటికే ఫిలిప్పీన్స్‌తో రాష్ట్రప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. వియత్నాం, ఇండోనేషియా దేశాలతోనూ ఒప్పందం కుదిరే అవకాశమున్నందున ఎగుమతికి అనువైన రకాలను సాగు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా రకాలను సుమారు 2.50 లక్షల ఎకరాల్లో సాగు చేయించాలనేది లక్ష్యం కాగా, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

అందుబాటులో అనేక రకాలు

ప్రభుత్వ లక్ష్యం, రైతులకు బోనస్, ధర లభిస్తున్న నేపథ్యాన సన్నరకాల విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడంపై యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉమ్మడి జిల్లాలో సన్న రకానికి సంబంధించి ఎక్కువగా బీపీటీ 5204(సాంబమసూరి) సాగు చేస్తారు. ఇది కాక వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అనేక రకాల విత్తనాలను ప్రవేశపెట్టగా, ప్రైవేట్ కంపెనీలూ విక్రయిస్తున్నాయి. ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా, వరంగల్ సోనా, పూజ, చింటు, జిలకర సన్నాలు, జగిత్యాల సాంబ, నెల్లూరు సాంబ, ఐఆర్ 64, ఎంటీయూ 1010, వరంగల్ కాటన్ దొర సన్నాలు, సురేఖ, మసూరి వంటి రకాలు అందుబాటులోకి వచ్చాయి.

విత్తనాభివృద్ధి సంస్థ సిద్ధం

ఖమ్మం జిల్లాలో 3లక్షలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1.70 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. మెజార్టీ రైతులు సన్నాలపై మొగ్గు చూపుతున్నందున తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఖమ్మం యూనిట్‌లో బీపీటీ 5204 రకం 3,400 క్వింటాళ్లు, కేఎన్ఎం 1638 రకం 200 క్వింటాళ్ల విత్తనాలు సిద్ధం చేశారు. ఏటా వ్యవసాయ శాఖ ఇచ్చే ఇండెంట్ ఆధారంగా విత్తనాలు సమకూరుస్తుండగా, ఈసారి పూర్తిగా సన్న రకాలే అందుబాటులో ఉంచాలని సూచించినట్లు తెలిసింది. దీంతో మిగతా విత్తనాలు సేకరించడంలో నిమగ్నమయ్యారు. బీపీటీ 5204 వంటి రకాలు 25 కిలోల బస్తా విత్తనాలు ధర రూ.1,075 ఉండగా, ప్రైవేట్ కంపెనీలవైతే డిమాండ్ ఆధారంగా రూ.1,200 వరకు ఉంటోంది.

దొడ్డు రకాలకు చెల్లుచీటీ?

వరిలో దొడ్డు రకాలకు కాలం చెల్లినట్లేనని పలువురు చెబుతున్నారు. ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ ఇస్తుండడమే కాక రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు కూడా ఇదే బియ్యం సరఫరా చేస్తున్న నేపథ్యాన రైతులు సన్న రకాలే సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నారు. ఈనేపథ్యాన తక్కువ కాలపరిమితి కలిగి, అధిక దిగుబడి ఇచ్చే దొడ్డు రకాలైన ఎంటీయూ 1001 తదితరాల సాగు గణనీయంగా తగ్గుముఖం పడుతోంది.

త్వరలోనే సరఫరా



ప్రభుత్వం నిర్దేశించిన సన్న వరి రకాల విత్తనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటికే బీపీటీ 5204 (సాంబమసూరి), కేఎన్ఎం 1638 విత్తనాలు ఉన్నాయి. ఇంకొన్ని త్వరలోనే జిల్లాకు చేరుకుంటాయి. ఆపై పీఏసీఎస్‌లు, ఆగ్రో రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సరఫరా చేస్తాం. – ఎన్.భిక్షం, ప్రాంతీయ మేనేజర్, విత్తనాభివృద్ధి సంస్థ

క్లుప్తంగా

చిన్నారుల పెద్దమనసు

● కిడ్డీ బ్యాంక్ నగదుతో మజ్జిగ పంపిణీ


మజ్జిగ పంపిణీ చేస్తున్న చిన్నారులు

సత్తుపల్లిటౌన్: పిల్లలంతా మూడు, నాలుగు తరగతులు చదువుతున్న వారే.. కానీ ఎండల తో బాటసారుల ఇబ్బందులను గుర్తించి పెద మనస్సు కనబరిచారు. సత్తుపల్లి గాంధీనగర్‌కు చెందిన మౌలిక్, ఇడుపులపాటి క్రితిక్, కొమ్ము గిరి వర్ధిని, హర్షిని, నందికోళ్ల సంజయ్, జి.సా రిక, కన్నెపోగు జశ్వంత్ తమ కిడ్డీ బ్యాంక్‌లో దాచిన నగదుతో బుధవారం పెరుగు కొని మజ్జిగ చేయించారు. ఆపై ఇళ్ల ముందే చిన్నారు లంతా కలిసి కర్రలతో పందిరి వేసి వీధిలో వెళ్తున్న మజ్జిగ పంపిణీ చేయగా పలువురు అభినందించారు.

విద్యుత్ శాఖలో ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

ఏప్రిల్ నెల జాబితాలో ఐదుగురు

ఖమ్మంవ్యవసాయం: విద్యుత్ శాఖలో ఉత్తమ పనితీరును ప్రదర్శించే అధికారులు, ఉద్యోగు లకు ప్రతినెలా అవార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని ఎన్పీడీసీఎల్ పునరుద్ధరించింది. ఈ కార్యక్ర మాన్ని గత ఏడాది ఎన్పీడీసీఎల్ సీఎండీ వరు ణ్‌రెడ్డి ప్రారంభించినా కొన్నాళ్ల తర్వాత నిలిచిపోయింది. తిరిగి విద్యుత్ సరఫరా, అం తరాయాల నిర్వహణ, సత్వర సేవ, వసూళ్లు తదితర అంశాల ఆధారంగా ఏప్రిల్ నెలకు గాను ఐదుగురు అధికారులను ఎంపిక చేసి నట్లు ఖమ్మం ఎస్ఈ ఈ.శ్రీనివాసాచారి తెలిపారు. ఇందులో ముదిగొండ విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ ఎం.శ్రీనివాసరావు, ఖమ్మం టౌన్ -5 ఏఈ జిరుపయ్య, సత్తుపల్లి ఏడీఈ బి.ప్ర సాద్‌బాబు, ఖమ్మం టౌన్-1 ఏడీఈ నాగార్జున, సత్తుపల్లి డీఈ(ఆపరేషన్స్) ఎల్.రాములు ఉన్నారని వెల్లడించారు.

అవసరానికి మించి ఎరువులు వాడొద్దు


మాట్లాడుతున్న డీన్ హేమంత్‌కుమార్

సత్తుపల్లిరూరల్: సాగు చేసే పంటలు, భూసా రం ఆధారంగా అధికారులు, శాస్త్రవేత్తల సిఫా రసు మేరకు ఎరువులు ఉపయోగించాలని, అంతకు మించి వాడితే ఫలితం ఉండకపోగా ఖర్చు పెరుగుతుందని అశ్వారావుపేట వ్యవ సాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హే మంత్‌కుమార్ అన్నారు. 'రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు' కార్యక్రమంలో భాగంగా మండలం లోని గంగారం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేయడంతో పాటు పంట అవ శేషాలను కలియదున్నడం ద్వారా భూసారం పెరుగుతుందన్నారు. ఆతర్వాత ఏఓ వై. శ్రీనివాసరావు పలు సూచను చేయగా, సొసైటీ చైర్మన్ ఎం.వెంకటరెడ్డి, శాస్త్రవేత్తలు ఎం.రాం ప్రసాద్, డాక్టర్ ఆర్.రమేష్, ఉద్యానవన అధికారి శ్రావణి, పశుసంవర్ధక శాఖ వైద్యులు శశిదీప్, ఏఈఓ వాసంతి పాల్గొన్నారు.

కాస్త నెమ్మదించిన సూరీడు

ఖమ్మంవ్యవసాయం: సూర్యుడి తన ప్రతాపా న్ని బుధవారం కాస్త తగ్గించాడు. జిల్లాలో మం గళవారం 40–45 డిగ్రీల మధ్య గరిష్ట ఉష్ణోగ్ర తలు నమోదు కాగా, బుధవారం అది 35–40 డిగ్రీలకు పడిపోయింది. కాగా, బుధవారం పమ్మిలో గరిష్ఠంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, సత్తుపల్లి ఓసీ, బాణాపురంలో 39.6, గంగారం, వైరా ఏఆర్ఎస్ 39.3, వేం సూరులో 39.1 డిగ్రీలుగా నమోదైంది. అలాగే, బచ్చోడులో 38.9, చింతకానిలో 38.8, నేల కొండపల్లిలో 38.7, ముదిగొండ 38.5, ఎర్రు పాలెం, ఖమ్మం ప్రకాష్‌నగర్, కలెక్టరేట్ వద్ద 38.4, పెనుబల్లిలో 38.3, గౌరారం, మధిర, కూసుమంచిలో 38.2, సత్తుపల్లి, వైరా, తల్లాడ, పెద్దగోపతి, కుర్నవల్లిలో 38.1, ఖమ్మం ఖానాపురం, పల్లెగూడెంలో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వర్షం కురవడంతో ఆ ప్రభావం కారణంగా ఆకాశం మేఘావృతమై ఉష్ణోగ్రత తగ్గిందని భావిస్తు న్నారు. అయితే, ఉక్కపోత ఏ మాత్రం తగ్గక పోవడంతో జనం సతమతమయ్యారు.

సీఐల బదిలీ, పోస్టింగ్

ఖమ్మం క్రైం: పోలీసు శాఖలోని మల్టీజోన్–1 పరిధిలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇం దులో భాగంగా కరీంనగర్ పీటీసీలో ఆన్ డ్యూటీపై ఉన్న జి.శ్రీకాంత్‌గౌడ్‌ను ఖమ్మం ట్రాఫిక్ సీఐగా కేటాయించారు. అలాగే, ఖమ్మం టాస్క్‌ఫోర్ సీఐగా వెయింటింగ్‌లో ఉన బి.బాలాజీని నియమించారు. అంతేకాకుండా కొత్తగూడెం టుటౌన్ సీఐగా వెయిటింగ్‌లో ఉన్న డి.ప్రతాప్‌ను నియమించారు. ఈ స్థానం లో ఉన్న టి.రమేష్‌కుమార్‌ను ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశిం చారు.

పామాయిల్ గెలలు



టన్ను ధర	రూ.20,058

గురుకులం.. పురోగమనం

- జీసీ గురుకులాల్లో రాణిస్తున్న ఇంటర్ విద్యార్థులు
- ఇంటర్‌మీడియట్‌లో ఏడు శాతం పెరిగిన ఉత్తీర్ణత
- సీఓఈగా బోనకల్ గురుకులం అప్‌గ్రేడ్


సీఈఓగా అప్‌గ్రేడ్ అయిన బోనకల్ గురుకుల కళాశాల

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వ సంక్షేమ గురు కుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కార్పొ రేట్ స్థాయికి మించి వసతి, భోజన సౌకర్యాలు కల్పించడమే కాక ఉచిత విద్య అందిస్తున్నారు. దీం తో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యాన కొనసాగు తున్న మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల కళాశాల ల్లో ఏటేటా విద్యాప్రమాణాలు పెరుగుతున్నాయి. గతంతో పోలిస్తే గురుకులాల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం భారీగా పెరగడడం... ఇంటర్, పదో తరగతి విద్యార్థులు పలువురు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం విశేషం. గత ఏడాది గురుకులాల్లో ఇం టర్ ద్వితీయ సంవత్సరంలో 82శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 89శాతానికి పెరిగింది.

ఉమ్మడి జిల్లాలో 22 కళాశాలలు

ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యాన 22 మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల కళాశాలలు ఉన్నాయి. వీటిలో ఎంపీసీ, బైపీసీ,సీఈసీ, హెచ్ ఈసీ, ఎంఈసీతోపాటు వృత్తికోర్సులు నిర్వహిస స్తూ ఒక్కో కళాశాలలో కోర్సుకు 40 సీట్లే కేటాయిం చారు. ఇక కొన్ని కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ గ్రూపు ల్లో మాత్రమే బోధన సాగుతోంది. దీంతో ప్రతీ విద్యార్థిపై శ్రద్ధ వహిస్తున్నందున ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని విశ్లేషిస్తున్నారు.

సీఓఈగా బోనకల్

బీసీ గురుకులాల్లో ఇప్పటి వరకు సీఓఈ(సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ)గా హైదరాబాద్‌లోని ఒక్క గురు కులాన్నే అప్‌గ్రేడ్ చేశారు. ఇటీవల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయ సంస్థ రాష్ట్రంలోని మరో తొమ్మిది గురుకులాలను సీఓఈ లుగా అప్‌గ్రేడ్ చేయగా.. జాబితాలో ఖమ్మం జిల్లా బోనకల్ గురుకులానికి కూడా చోటు దక్కిం ది. దీంతో ఈ ఏడాది నుంచి ఇంటర్ విద్యార్థులకు ఎప్‌సెట్, జేఈఈ, ఐఐటీ శిక్షణ అందనుంది. ఇం టర్ విద్యతోపాటు ఉన్నత విద్యావకాశాలు కల్పిం చేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు ఎస్సీ గురుకులాల్లోనే సీఓఈలు ఉండగా.. తాజాగా బీసీ గురుకులాలకు కూడా అప్‌గ్రేడ్ చేయడంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మెరుగైన విద్యతో ఉత్తమ ఫలితాలు



బీసీ గురుకులాల్లో ఉత్తమ బోధన అందిస్తున్నాం. నిరం తరం విద్యార్థులపై అధ్యాప కుల పర్యవేక్షణ ఉండేలా చర్య లు చేపట్టాం. ఏటా ఉత్తీర్ణత పెరిగేలా ప్రణాళికాయుతంగా బోధిస్తుండడంతో మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ ఏడాది బోనకల్ గురుకులం సీఓఈగా అప్‌గ్రేడ్ అయింది. భవిష్యత్ లో మరిన్ని కళాశాలలకు అవకాశం దక్కుతుంది.

– సీహెచ్.రాంబాబు, ఆర్‌సీఓ, బీసీ గురుకులాలు

బోధన మరింత కొత్తగా!

- ఉపాధ్యాయులను సన్నద్ధం చేసేలా వివిధ అంశాల్లో శిక్షణ
- విడతల వారీగా ఐదు రోజుల పాటు నిర్వహణ


ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న కోఆర్డినేటర్

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవ స్థపై ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో విద్యాసం వత్సరం ప్రారంభమయ్యాక కొన్నాళ్లకు దశల వారీగా పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ అం దించేవారు. ఆపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే వారు. కానీ ఇప్పుడు బడి తెరిచిన మొదటిరోజే పుస్తకాలు, యూనిఫాం ఇస్తున్నారు. అంతేకాక పాఠ శాల పనిదినాలు వృథా కాకుండా ఉపాధ్యాయు లకు వేసవి సెలవుల్లో శిక్షణ ఇస్తున్నారు. బోధనలో సరికొత్త మార్పులు తీసుకొచ్చే దిశగా ఏర్పాటుచే సిన ఈ శిక్షణ మొదటి విడత జిల్లాలో మొదలైంది.

ప్రారంభమైన శిక్షణ తరగతులు

జిల్లాలోని ఉపాధ్యాయులకు మూడు విడతలుగా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. మొదటి విడతగా ఈనెల 13న ఖమ్మంలో శిక్షణ తరగతులు మొదల య్యాయి. ఐదు రోజుల పాటు కొనసాగే శిక్షణలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ ఉపాధ్యాయులు 326 మంది, గణితం 453, సోషల్ 436 మంది ఉపాధ్యా యులతో పాటు మండల స్థాయి రిసోర్స్ పర్సన్లు 168 మంది, మండలానికి ఎనిమిది మంది చొప్పున స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీలు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా బోధనలో చేయాల్సిన మార్పులపై వివరిస్తూనే డిజిటల్ ఎడ్యు కేషన్, ఏఐ ఆధారిత బోధన, విద్యార్థులకు కమ్యూ నికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పించేలా నిపుణులు వివరిస్తున్నారు. కాగా, మూడు విడతల శిక్షణలో భాగంగా జిల్లాలోని ప్రతీ ఉపాధ్యాయుడు హాజర య్యేలా పర్యవేక్షిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులను మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ప్రారంభించ గా, బుధవారం ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి పరిశీలించారు.

వృత్తి నైపుణ్యాల పెంపు



ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్ష ణ వృత్తి నైపుణ్యాల పెంపు నకు దోహదపడుతుంది. బోధ నా విధానాలు, వ్యూహాలు, ఫలితాల సాధన, సమగ్ర మూల్యాంకకానికి ఉపయోగపడుతుంది. విద్యా ర్థుల నమోదు పెంచేలా చేయాల్సిన కృషిని వివ రించారు.

– వి.రాజశేఖర్, జెడ్పీహెచ్ఎస్, తుమ్మలపల్లి

బోధనకు ఉపయోగం



ఇక్కడ ఇచ్చిన శిక్షణ డిజిటల్ బోధనను మరింత సులువు చేయనుంది. స్మార్ట్ టీవీల ఉప యోగం, వెబ్‌సైట్ల పరిశీలన తదితర అంశాలపై శిక్షణ ఇస్తు న్నారు. తద్వారా విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందించే అవకాశముంటుంది.

– ఎస్.సుధాకర్‌రావు, జెడ్పీహెచ్ఎస్, ప్రొద్దుటూరు

మెరుగైన బోధన కోసం...



కోర్సులో భాగంగా రూపొం దించిన అంశాలన్నీ ఉపాధ్యా యులకు ఉపయోగపడేవే. తర గతి గదిలో విద్యార్థులు ఆసక్తి గా పాఠాలు వినేలా బోధించ డానికి ఇవి కీలకంగా నిలుస్తాయి. డిజిటల్ బోధన కూడా మరింత మెరుగుపడనుంది.

– కె.శైలజలక్ష్మి, కోర్సు కోఆర్డినేటర్, ఖమ్మం

ఆర్థిక స్వాతంత్య్రంతోనే మహిళల అస్థిత్వం

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్


శిక్షణ పొందిన వారితో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మంరూరల్: అన్ని వర్గాల మహిళలకు ఆర్థిక స్వాతంత్య్రమే కీలకమని, తద్వారా వారికి సొంత అస్థిత్వం సొంతమవుతుందని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తరుణి హాట్‌లో ఉన్న రైసెట్ శిక్షణ కేంద్రాన్ని కలె క్టర్ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా వివిధ రంగాల్లో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. సీఎస్‌సీ పాయింట్ల ఏర్పాటులో శిక్షణ తీసుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరప డాలని సూచించారు. ప్రస్తుతం మహిళలు అన్ని రం గాల్లో రాణిస్తున్నా కొంత వివక్ష ఉందని, దీని నిర్మూ లనకు అంతా కృషి చేయాలని తెలిపారు. ఇందులో భాగంగానే మహిళల ఆర్థికాభివృద్ధికి సిటిజన్ సర్వీస్ సెంటర్లు, షీ జిరాక్స్ సెంటర్లను తహసీల్దా ర్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఈకార్యక్రమం లో రైసెట్ డైరెక్టర్ సి.చంద్రశేఖర్, ఏపీఓ నూరొద్దీన్, సీఎస్‌సీ స్టేట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ హరికృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

ఆడపిల్లలతో ఇళ్లంతా సంతోషం

ఎర్రుపాలెం: ఆడపిల్లలు ఉన్న ఇళ్లు సంతోషాలకు చిరునామాగా నిలుస్తాయని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. 'మా పాప – మా ఇంటి మణి దీపం' కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం మండ లం పెద్దగోపవరంలోని ఆడపిల్లకు జన్మనిచ్చిన గూడూరు కోటేశ్వరి– లక్ష్మీనారాయణరెడ్డితో పాటు వారి కుటుంబీకులను కలెక్టర్ సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు ప్రతీ రంగంలో రాణిస్తున్నందున సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, డీఎంహెచ్ఓ క్లర్ బి.కళావతిబాయి, ఏసీడీపీఓ జి.కృష్ణశ్రీ, ఎంపీడీఓ బి.సురేందర్, సూపర్‌వైజర్లు సరిత, మధులత, సునీత పాల్గొన్నారు.

సమ్మెలో సమైక్యంగా పాల్గొనాలి

ఖమ్మంమయూరిసెంటర్: జాతీయ కార్మిక సం ఘాల పిలుపు మేరకు ఈనెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సామాజిక శక్తులు సమైక్యంగా పాల్గొనాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు కోరారు. తద్వారా మనువాద, కార్పొరేట్ విధానాలను అమలు చేస్తున్న కేంద్రంపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలోని మంచికంటి హాల్ లో కేవీపీఎస్ ఆధ్వర్యాన బుధవారం రౌండ్‌టేబ ల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబే ద్కర్ రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులకు కూడా రక్షణ కరువైందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను బీజేపీ సర్కార్ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందని, తద్వారా సంఘం ఏర్పాటు, సమ్మె చేయడం, కనీస వేతనం పొందే హక్కులు దూరమవుతున్నాయని తెలిపారు. ఈనేపథ్యాన సమ్మెలో అందరూ భాగస్వాములై నిరసన తెల పాలని కోరారు. ఈసదస్సుకు నందిపాటి మనోహర్ అధ్యక్షత వహించగా, డాక్టర్ బీ.వీ.రాఘవులు, కోరిపల్లి శ్రీనివాస్, తుమ్మ విష్ణు, మెరుగు సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాస రావు, టి.లింగయ్య, బోడపట్ల సుదర్శన్ తదిత రులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న స్కైలాబ్‌బాబు

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయండి


విద్యార్థులు గీసిన చిత్రాలను పరిశీలిస్తున్న డీఈఓ

ఖమ్మంరూరల్/కూసుమంచి: వేసవి శిక్షణ శిబిరాల్లో విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడమే కాక వారిలోని సృజనాత్మకతను వెలికితీయాలని జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ సూచించారు. ఖమ్మం రూరల్, కూసుమంచి మండ లాల్లోని జలగంగనర్, కూసుమంచి ఉన్నత పాఠశా లల్లో జరుగుతున్న శిబిరాలను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. చదరంగం, క్యారమ్స్, యోగా, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఇవ్వడమే కాక అల్పాహారం, భోజనం సమకూరుస్తున్న విష యాన్ని వివరించి విద్యార్థులు ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిం చాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే, విద్యార్థులు గీసిన చిత్రాలను చూసి అభినందిం చారు. ఎంఈఓలు శ్రీనివాస్, రాయల వీరస్వామి, హెచ్‌ఎం శ్యాంసన్‌తో పాటు ఉపాధ్యాయులు మాధవరావు, రూబీ, షాబుద్దీన్, జుబేదా, వెంకటే శ్వర్లు, జాఫర్ పాల్గొన్నారు.

కమనీయం.. రామయ్య కల్యాణం


స్వామివారి జల విహారంలో అర్చకులు, ఈఓ

భద్రాచలంటౌన్: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి నిత్యకల్యాణ వేడుక బుధవారం కమ నీయంగా సాగింది. తొలుత తెల్ల వారుజామున గర్భ గుడిలో స్వామివారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. అనంతరం బేడా మండపంలో కొలువుదీర్చి విశ్వక్సేన పూజ, పుణ్యా వాచనం చేశారు. స్వామివారికి కంకణధారణ, యజ్ఞో పవీత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోక్త్రధార ణ గావించి నిత్యకల్యాణ ఘట్టాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కనులపండువగా దొంగల దోపు

శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి అను బంధంగా ఉన్న శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం దొంగల దోపు వేడుక కనులపండువగా సాగింది. ముందుగా ఆలయంలో వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం మేళతాళాలు, మహిళా భక్తుల కోలాటాల నడుమ ఆలయం నుంచి గోదావరి తీరానికి స్వామివారిని ఊరే గింపుగా తీసుకెళ్లారు. ఆ తర్వాత నదిలో తెప్పోత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎల్.రమా దేవి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొబ్బరి తోటలో చిరుతపులి సంచారం!

ఆనవాళ్లు లభ్యం కాలేదన్న ఫారెస్ట్ రేంజర్

అశ్వారావుపేటరూరల్: ఓ కొబ్బరి తోటలో చిరుత పులి సంచరించినట్లు బుధవారం ఉదయం ప్రచారం జరిగింది. దీంతో రైతులు, గ్రామస్తులు ఆందోళన చెందారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పేటమాలపల్లి నుంచి నందమూరినగ ర్‌కు వెళ్లే మార్గమధ్యలో జూపల్లి వెంకట రామా రావుకు కొబ్బరి తోట ఉంది. తోట వద్దకు వెళ్లిన రైతుకు కొద్ది దూరంలో చిరుత పులి మాదిరిగా ఓ జంతువు కనిపించింది. దీంతో రైతు స్థానికులకు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందిం చారు. ఫారెస్టు రేంజర్ మురళీకృష్ణ తన సిబ్బందితో కలిసి కొబ్బరి తోటతోపాటు, చుట్టు పక్కల దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వరకు చిరుత పులి పాదముద్రల కోసం విస్తృతంగా గాలించారు. కానీ ఆయా ప్రదేశాల్లో ఎలాంటి ఆనవాళ్లు లభ్యం కాలేదు. దీంతో చిరుత పులి సంచారంలో వాస్తవం లేదని, పాదముద్రలు, ఇతర ఆధారాలు లభ్యం కాలేదని, ప్రజలెవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రేంజర్ అవగాహన కల్పించారు.

యువకుడి మృతదేహం లభ్యం

పాల్వంచ: కేటీపీఎస్ కాల్వలో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి గల్లంతైన యువకుడి మృతదేహం మం గళవారం అర్ధరాత్రి లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం శ్రీనగర్ కాలనీకి చెందిన ప్రైవేట్ టీచర్ గడ్డం శ్రీనివాసరావు కుమారుడు మోక్షిత్ (17) డిప్లొమా చదివాడు. తన మిత్రుడు పాతకోటి విజయ్‌తో కలిసి వేసవి సెలవులు కావడంతో పాల్వంచలోని మోహన్ వద్దకు సోలార్ ఇన్‌స్టలేషన్ పని నేర్చుకునేందుకు వచ్చాడు. మంగళవారం సాయంత్రం మోక్షిత్, విజయ్, శ్రీనివాస్, శ్రావణ్‌కు మార్ కలిసి కరకవాగు శివారులోని కేటీపీఎస్ కాల్వలో ఈతకు వెళ్లారు. మోక్షిత్ నీట మునిగి గల్లంతవడంతో సమాచారం అందుకున్న తల్లిదం డ్రులు పోలీసులకు దృష్టికి తీసుకెళ్లారు. వారు కేటీ పీఎస్ అధికారులతో మాట్లాడి నీటి సరఫరా నిలిపి వేసి గాలించగా, మోక్షిత్ మృతదేహం మంగళ వారం అర్ధరాత్రి లభ్యమైంది. ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య


రామారావు (ఫైల్)

సత్తుపల్లిరూరల్: భార్యకు మరొకరితో సంబంధం ఉందనే అనుమానంతో మనస్తా పానికి గురైన వ్యక్తి ఆత్మహత్య చేసుకు న్నాడు. మండలంలోని సిద్ధారం గ్రామానికి చెం దిన రాయిని రామా రావు(39) తన భార్య మరో వ్యక్తితో అక్రమ సం బంధం పెట్టుకుందనే అనుమానిస్తుండగా తరచూ గొడవలు జరిగేవి. ఈక్రమంలోనే నాలుగు రోజుల క్రితం ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. ఆతర్వాత గ్రామానికే చెందిన ఓ వ్యక్తితో రామారావు గొడవ పడగా, మంగళవారం రాత్రి తన ఇంటి ఆవర ణలోని మామిడి చెట్టుకు చీరతో ఉరి వేసుకు న్నాడు. బుధవారం ఉదయం గమనించిన కుటుం బీకులు ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృ తి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడు మృతి

పెనుబల్లి: నిప్పంటుకోవడంతో తీవ్ర గాయాలైన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మం డలంలోని లింగగూడెంకు చెందిన గరిక నాగయ్య (85) ఈనెల 6తేదీన బీడీ కాల్చుకునే క్రమంలో అగ్గిపుల్ల మంచంపై ఉన్న దిండుపై పడి నిప్పంటు కుంది. ఆపై మంటలు పెద్దవై నాగయ్య శరీరానికి అంటుకోగా తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయా న్ని గుర్తించిన కుటుంబీకులు నాగయ్యను పెనుబల్లి ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి ఖమ్మం తరలిం చగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెం దాడు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు వీఎం బం జర్ ఎస్సై కె.వెంకటేష్ తెలిపారు.

గాయపడిన వ్యక్తి...

పెనుబల్లి: రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. కల్లూరు మం డలం రఘునాథగూడెంకు చెందిన రామిశెట్టి రామా రావు(45) గత నెల 24న పెనుబల్లి మండలం టేకు లపల్లికి వచ్చివెళ్తూ ద్విచక్రవాహనం అదుపుతప్ప డంతో కింద పడ్డాడు. దీంతో ఆయనకు గాయాలు కాగా, పెనుబల్లి ఆస్పత్రిలో చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ రామారావు మృతి చెందగా, ఆయన కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.వెంకటేష్ తెలిపారు.

వడదెబ్బతో కూలీ..

నేలకొండపల్లి: ఉపాధిహామీ పనులకు వెళ్లిన కూలీ ఎండ తీవ్రతతో అస్వస్థతకు గురై మృతి చెందాడు. మండలంలోని చెరువుమాధారానికి చెందిన ఎస్. దానయ్య(55) రోజులాగే బుధవారం ఉపాధిహామీ పనికి వెళ్లాడు. అక్కడ ఎండ కారణంగా అస్వస్థతకు గురైన ఆయన ఇంటికి వచ్చాక బంధువులతో మాట్లా డుతూనే కుప్పకూలాడు. దీంతో ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లేలోగా మృతి చెందాడని వైద్యులు నిర్ధారిం చారు. దానయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. కాగా, పని ప్రదేశాల వద్ద తగిన సౌకర్యాలు లేకపోవడమే ఆయన మృతికి కారణమని పలువురు పేర్కొన్నారు.

ఆటో బోల్తా.. ఎనిమిది మందికి గాయాలు


క్షతగాత్రులకు చికిత్స చేస్తున్న 108 సిబ్బంది

తల్లాడ: తల్లాడ–సత్తుపల్లి జాతీ య రహదారిపై బుధవారం జరిగిన ప్రమాదంలో ఎనిమిది మం దికి తీవ్ర గాయాలయ్యా యి. భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా పాల్వంచకు చెందిన పలువురు ఆటోలో తల్లాడ మండలం మిట్టపల్లిలో బంధువుల ఇంట కర్మకు హాజరై తిరి గి వెళ్తున్నారు. తల్లాడ మండ లం అంజనాపురం వద్ద గేదె అడ్డు రావడంతో ఆటో ముందు బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ఒక్కసారి బ్రేక్ వేయగా కింద పడ్డాడు. ఆ వెంటనే ఆటో డ్రైవర్ కూడా సడెన్ బ్రేక్ వేయగా బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న గొర్రెముచ్చు అరుణ, మాలోచి ఆరోగ్యమ్మ, గొర్రెముచ్చు మౌనిక, మణెమ్మ, సిరి, జాన్సీ, గుత్తికొండ జ్ఞాన సుందరికి కాళ్లు, చేతులు, తలకు గాయాలయ్యాయి. అలాగే, బైక్‌పై వెళ్తున్న మట్టగాని గురుపాదం కూడా గాయపడగా క్షతగాత్రులను 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కోతుల దాడిలో మహిళలకు గాయాలు


ఘటనపై ఆరా తీస్తున్న మున్సిపల్ కమిషనర్ వేణు

కొణిజర్ల: గుంపుగా వచ్చిన కోతులు చేసిన దాడిలో ఐదుగురు మహిళలకు గాయాలయ్యాయి. వైరా మున్సిపా లిటీ పరిధిలోకి కొణిజర్ల మండలం దిద్దుపూడిలో కొందరు మహిళలు బుధవారంరోడ్డు పక్కన నిలుచుని మాట్లాడుతుండగా పెద్దసంఖ్యలో వచ్చిన కోతులు దాడి చేశాయి. దీం తో కొందరు తప్పించుకుపోగా, మరికొందరు గాయపడ్డా రు. గ్రామానికి చెందిన షేక్ లాల్‌బీ, షేక్ అమీనాబీ, షేక్ రజియాబేగం, షేక్ నిజాంబీ, అమర్లపూడి సైదమ్మకు గాయాలు కాగా, కోతుల బెడదపై అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన నిర్వహిం చారు. దీంతో మున్సిపల్ కమిషనర్ సీహెచ్.వేణు చేరుకుని వారికి నచ్చచెప్పగా, త్వరలోనే కోతులను అటవీ ప్రాంతాలకు తరలిస్తామని చెప్పి మహిళలకు వైరా పీహెచ్‌సీలో చికిత్స చేయించారు.

గంజాయితో పట్టుబడిన యువకులు

వైరా: గంజాయి తీసుకెళ్తున్న నలుగురు యువకులను వైరా పోలీసుల అదుపు లోకి తీసుకున్నారు. మండలంలోని స్టేజీ పినపాక సమీపాన బుధవారం వాహా నాల తనిఖీ చేస్తుండగా వైరా, దిద్దుపూడికి చెందిన కోటేశ్వరరావు, అజయ్ కారులో 2.4 కేజీల గంజాయి తీసుకెళ్తూ పట్టుబడ్డారు. అలాగే, సాయి వంశీ, సందీప్ బైక్‌పై వెళ్తుండగా అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. కాగా, వీరికి గంజాయి సరఫరా చేసే ఎక్కిరాల రామకృష్ణ కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేటితో ముగియనున్న వేసవి శిబిరం


అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్న బాలికలు

పాల్వంచరూరల్ : అల్లపల్లిలోని బాలికల క్రీడా పాఠశాలలో ఈనెల 1న ప్రారంభించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం గురు వారంతో ముగియనుందని ఐటీ డీఏ క్రీడా శాఖాధికారి గోపాల్ రావు తెలిపారు. ప్రత్యేక కోచ్ లను నియమించి 72 మంది బాలురు, 72 మంది బాలికలకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ ఇప్పిం చామని పేర్కొన్నారు. కాగా, ప్రతీ సంవత్సరం పాల్వంచ మండలం కిన్నెరసా నిలోని క్రీడా పాఠశాలలో నెల పాటు ఈ శిబిరాలు నిర్వహించేవారు. అయితే ఈ ఏడాది మాత్రం పదిహేను రోజులకే పరిమితం చేశారు.